పెద్దవాడు

విట్టల శ్రీరామమూర్తి

చలపతిరావుకి రాంపురంలో వుద్యోగం దొరికిందన్న మాట వినగానే శారద ఎగిరి గంతేసింది 'అమ్మయ్యా! ఎన్నాళ్ళకి! ఇంక తనూ, తన భర్తా హాయిగా స్వేచ్ఛగా, ఒకరి పోరూ లేకుండా నిర్భయంగా జీవించవచ్చు.' తెగిన రెక్కలు తిరిగి పెరిగిన పక్షిలాగ ఎంతో సంబరపడింది శారద. రాంపురంలో తాము వుండబోయే ఇల్లూ, తమ స్వంత కాపరానికి అవసరమైన సామాన్లూ, తనూ, చలపతీ, చిట్టి మాధవుడూ గడపబోయే మధురక్షణాలూ తలుచుకుంటూ ఎంతో మురిసిపోయింది. 'ఇంక తన యిల్లూ; తన సంసారం, తన వ్యావృత్తి తనది'—"ఈ వస్తువు నాది, నా యిష్టాన్ని నేనిలా ఇలా జరిగించుకుంటాను, ఎవరికీ సమాధానం చెప్పుకోవల్సిన పనిలేదు" అనుకుంటూ చిన్నిపిల్లలు గుజ్జనగూళ్ళ ఆటలో పెద్దరికం చూపిస్తూ ఎంత సరదాగా వుంటారో అంతగానూ సరదా పడింది ఇక తమకి ఏది కావలిస్తే అది వండుకోవచ్చు అత్తగార్ని "ఇవాళ ఏం వండమంటారు?" అని అడిగి ఆవిడ ఆర్డరు ప్రకారమే చెయ్యనక్కర్లేదు. తమకి ఎప్పుడు సినిమాకి వెళ్ళాలనితోస్తే ఆ రోజు వెళ్ళొచ్చు. ఒకరు ఏమనుకుంటారో అనే జంకూ బిడియమూ పడనవసరం లేదు. నలుగురు స్నేహితుల్ని పిల్చినా, నలుగురింటికి వెళ్ళినా తనని 'ఇంతసేపూ ఎక్కడ పెత్తనాలు వెలగబెడ్తున్నావో' అనే సాధింపు లుండవు—అనుకుంటూ తన గత జీవితంలోని అనుభవాల పునాదులపైన ఏవేవో కోరికల్నీ, వూహాల్నీ నిర్మించుకుంటూ చిన్న స్వర్గాన్ని సృష్టించుకుంది శారద తన భావప్రపంచంలో 'ఇన్నాళ్లూ, తెల్లవారగట్ల లేచింది మొదలు రాత్రి పదింటిదాకా అనునిత్యమూ జీతంలేని పనిపనిషిలా, ఇంట్లో అందరికీ చాకిరీచేస్తూ, అత్తమామలకి అగ్గగ్గలాడుతూ, అందరి సదుపాయాల్నీ తనే చూసుకుంటూ, తన ఇష్టాయిష్టాలు, ఆశా నిరాశలు తనలోనే దిగమ్రింగుకుంటూ ఎల్లా జీవించగలిగేనా' అని ఆమెకు ఆశ్చర్యం కలిగింది తలుచుకున్నకొద్దీ

క్రమంగా చలపతీ శారదా రాంపురం ప్రయాణంరోజు దగ్గరబడింది. ఆ రోజుల్లో శారదలో ఎక్కడలేని వినూత్నోత్సాహం, సజీవశక్తీ కనిపించాయి ఇంట్లో పనులన్నీ అతి శ్రద్ధతో అత్తగారి నోట్లోమాట నోట్లో వుండగా జరిగించేసేది. శారద ప్రతిరోజూ ఇంత కలివిడిగా ఎందుకు వుండలేకపోయిందని ఆశ్చర్యపడిన అత్తగారికి శారద కిదో విజయం తనమీద అన్న ఈర్ష్యాభావం కలగక పోలేదు

మర్నాడే మెయిలుకి ప్రయాణం. సామాన్లూ అవీ సర్దుకుంటూ ప్రయాణ సన్నాహంలో పడింది శారద. ఆరాత్రి ఆమెకి నిద్రపట్టలేదు. మర్నాటి తమ ప్రయాణం గురించీ, రాంపురం ఎల్లా వుంటుందో అనీ, ఇరుగుపొరుగువాళ్ళు మంచివాళ్ళేనా అనీ, తమ స్వంత ఇంటిలో రోజూ చేసుకోవల్సిన ఏర్పాట్లు గురించీ ఆలోచనలతోనే గడిచిపోయింది రాత్రంతా.

ఒంటెద్దుబండిలో ట్రంకులూ, బెడ్డింగూ పాత్రసామాన్ల మూటలూ వగైరా అన్నీ సర్దేశాడు అప్పుడు చలపతి గ్లాస్కో పంచా, ఆకుపచ్చని బేజరు కోటూ, ధరించి, కోటు బొత్తాలముందు, అంచులు రెండు చేతుల్తో ముందుకి లాగి, పట్టుకుని, ఆకుచెప్పులు చప్పుడు చేసుకుంటూ, "రా, రా, టైం అయిపోతోంది" అని తొందరజేసేసు శారద ఒకచేత్తో మాధవుని ఎత్తుకుని, రెండోచేత్తో మరచెంబు పట్టుకుని 'వెళ్ళొస్తానత్తయ్యా' అని బండెక్కింది. కోడలి వుత్సాహం చూసి ఈర్ష్యతో లక్ష్మమ్మ మొహం ముడుచుకుపోయింది కోడలితో తనకేమీ ప్రమేయము లేనట్లూ, మాధవుడు తన కొడుకు కొడుకు మాత్రమే అనే భావంతో చేటట్లు వాణ్ణి ఒక్కసారి ముద్దు పెట్టుకుని బండిలోకి అందించింది, అప్పుడు ఎద్దుతోక మెలిపేస్తున్నాడు. బండి జోరుగా నడుస్తోంది. గూడు సందుల్లోంచి ఎండ గుండ్రపు చుక్కలుగా శారద వంటిమీద పడుతున్నాయి ఆమె చుక్కల వాయిలుచీర కట్టుకున్నట్లుంది. బండి కుదుపుకి ముక్కు దురద పెట్టి, చూపుడువేలుతో ముక్కుని ఇటూ అటూ రాస్తున్నాడు చలపతి. శారద ఆలోచనలు బండికంటే ముందుగా పరుగెత్తి స్టేషను చేరుకున్నాయి

రైలు బుసలుకొట్టూ జరజరా పాకిపోతోంది. తాను స్వతంత్ర జీవనం చేయబోతున్నాననే సంతోషం ఓప్రక్క, తన ముసలి తల్లిదండ్రులను వదిలిపెట్టి వెళ్ళిపోతున్నానే అనే విచారం ఓ ప్రక్క చలపతిని క్రమ్ముకున్నాయి విభిన్న ఆలోచనలతో మౌనంగా, ఇంటికి మరలిపోయే అప్పటి ఖాళీబండిని చూస్తూ కూర్చున్నాడు రైల్లో. సరిగ్గా ఆరేళ్ళ క్రితం తను కాలేజీలో చేరటానికి మొదటిసారిగా తమ వూరువదలి పొరుగూరు వెళ్తున్నప్పుడు, శెలవు లాఖరిని తిరిగి కాలేజీకి వెళ్ళేటప్పుడూ, ఆ నిర్మానుష్యమైన స్టేషను రోడ్డూ, ఇరుప్రక్కలా దట్టంగా తాటిచెట్లూ, సగం పగులుబారిన తూమూ - అన్నీ రైల్లోంచి చూస్తూంటే ఓ విధమైన బాధా, మనస్సులో వెలితీ బెంగా అతనిలో కలిగేవి. మళ్ళీ ఈనాడు అదేవిధంగా చలపతి హృదయం బరువెక్కింది

ఇంక శారద సంగతి - పదేళ్ల కుర్రాడు మొట్టమొదటిసారి రైలుప్రయాణం చేసినపుడు పడే వుబలాటం, వుత్సాహం ఆమెలో కన్పిస్తున్నాయి. వాటి అడుగుజాడల్లోనే ఓ విధమైన విచారమూ, బెంగా అవరించేయి ఆమె మనస్సులో ఆమెకి తెలీకుండానే అంత సంతోషంలోనూ అంతర్వాహినిలా ఏవిటో చెప్పలేని ఆరాటం బాధా మెదుల్తున్నాయి ఆమె నాలుగేళ్లుగా మసలిన గదీ, వాడుకునే అలమారూ, అందులో వస్తువులూ, వంటిల్లూ, తులసికోటా, ఎంత బాధ అనుభవించినా, ఇన్నేళ్లుగా గడిపిన అత్తమామలతోటి అనుబంధమూ అన్నీ విడిచిపోతున్నానే అనే ఓ విధమైన బెంగ ఆ మనస్సుని దిగలాగుతున్నాయి. రైలు కిటికీలోంచి చూస్తూ కూర్చుంది శారద. మాధవుడు పాలు త్రాగుతూ ఆమె ఒడిలోనే నిద్రపొయ్యాడు. చెట్లు వెనక్కి వెళ్ళిపోతున్నాయి అతి వేగంతో చలపతి వూరికేసి. ఏ [illegible] లేకుండా హాయిగా నిశ్చింతగా నిద్రబోతోన్న మాధవుడి అమాయికపు మొహం చూసేసరికి అత్తగారి మొహం జ్ఞాపకం వచ్చింది శారదకు. తను పడిన ఆనందానికి తనకే సిగ్గువేసింది. ఆవిడకి తనేదో అపచారం చేస్తూన్నట్లు బాధపడింది ఆమె

మనస్సు. 'ఒకవేళ తన్ను తాను వంచించుకోటం లేదుకదా?'

ఇంతలో రాంపురం సమీపిస్తోందని తెలియగానే శారదలోని అనుమానాలూ, ఆందోళనా ఎక్కడివక్కడ ఎగిరిపోయాయి హడావిడిగా సామాన్లు దించుకుని, బండి మాట్లాడుకుని 'కొత్తయిల్లు' చేరుకున్నారు

మర్నాటినించీ సంసారం చక్కదిద్దుకోడంలో మునిగిపోయింది శారద. ఉదయం పదిగంటలకల్లా చలపతి భోంచేసి ఆఫీసుకి వెళ్లిపోయేవాడు. అతను తిరిగి సాయంత్రానికి వచ్చేదాకా అంతా తీరుబడే. ఇంట్లో మిగిలేది తనూ మాధవుడూనూ. ఇల్లంతా చిన్న



పెద్దదిక్కు

బోయినట్లుండేది. శారదకేం తోచేదికాదు. వచ్చిన కొత్తలో తను కల్పించుకున్న వూహాల్ని సార్థకం చేసుకుంది కాని, ఆ టిఫిన్లూ, షికార్లూ, సినీమాలూ, ఆ సరదాలన్నీ కొద్దిరోజుల అనుభవంతోటే తీరిపోయాయి అనేవారు లేకపోయినా, పది మందిలో మసలడానికి అలవాటుపడ్డ శారదకి ఒక్కర్తే విచ్చలవిడిగా తిరగటానికి మనసొప్పలేదు తను వూహించిన సౌఖ్యాలన్నీ స్వల్పవిషయాలనీ, అసలు జీవితాన్ని నడిపే శక్తి, ఆ ప్రేమానుబంధమూ, లక్ష్యమూ వేరనీ అనిపించింది ఆమెకు ఇంట్లో ఎదుట నలుగురూ తిరుగుతూ, ఆడుతూ, పాడుతూ వుండాలని అభిలషించింది ఆమె వున్నట్టుండి అత్తగారు జ్ఞాపకం వచ్చింది విశాలమైన ఆమె మొహం, అడ్డబొట్టు, కాటుక కళ్ళూ, కాళ్ళకి అందెలూ, కడియాలూ, పట్టుచీరా, రవికా తొడుక్కుని ఆవిడ సింహంలా అలా సావిట్లో గుమ్మంవగ్గర కూర్చుంటే పదిమంది పెట్టుగా ఇల్లు ఎంతో నిండుగా వుండేది. ఆవిడ వుంటే బాగుండు ననిపించింది మళ్ళీ ఆ చాకిరీమాటా, తనకీ ఆవిడకీ గతంలో జరిగిన ఘర్షణలూ జ్ఞాపకం వచ్చి బెదురుపడేది ఆమె మనస్సు

శారద రాంపురం వచ్చిన రెండో రోజు నిలావుంది, పొద్దెక్కి లేచింది ఎప్పుడు లేచినా అడిగేవారు లేరనీ, తను పెందరాడే లేచేబాధ తప్పిందనీ సంతోషించింది కాని శారదకివున్న పనంతా ఆ వుదయం పది గంటల్లోపునే. ఇంకా కాఫీ అవలేదా అని విసుక్కుంటాడు చలపతి మూల మాధవుడు పాలకోసం ఒహటేగోల వాణ్ణి సముదాయించేసరికి బ్రహ్మప్రళయ మయ్యేది వాడికి పాలుబట్టి, నీళ్లుపోసి, బట్టలు తొడగటం, మరోప్రక్కని పదిగంటలకల్లా వంట సిద్ధంచేయటం - వుక్కిరిబిక్కిరిఅయింది శారద మర్నాటినుంచీ పెందరాడే లేవటం మొదలెట్టింది కాని ఆమె కిప్పుడంత కష్టం అనిపించటంలేదు. తన్ను పెందరాడే లేవమని అత్తగారు అంటోందనే వుక్రోషంకొద్దీ ఆమెకలా ఆలస్యంగా లేవాలనిపించిందకాని ఇప్పుడు ఎవరూ అడ్డుపెట్టేవారు లేనందున ఆ అభిప్రాయమేపోయి తన భర్తకోసం, తన మాధవుడికోసం తనంతట తనే పెందరాడే లేవటం మొదలెట్టింది

మరి నాలుగురోజులకి మాధవుడికి జ్వరం తగిలింది. ఇదివరలో వాడికి నీళ్ళుపొయ్యటం ఆడించటం అంతా లక్ష్మమ్మగారే చూచునేది ఇప్పుడు శారద కొత్తగా వాడికి నీళ్ళుపొయ్యటం మొదలెట్టేసరికి వాడు చేతుల్లో నిలవకా, నానిపోయి క్రమంగా రొంప జ్వరంలోకి దింపింది. ఆ జ్వరం నాలుగురోజులుదాకా విడిచిపెట్టలేదు. మాధవుడు మధ్యమధ్యని 'మామ్మామ్మ' అంటూ మారాము చేసేవాడు రాత్రిళ్లు ఎవర్నీ నిద్రపోనిచ్చేవాడు కాడు. శారదకి ఆ నాల్గురాత్రులూ కంటిమీద కునుకులేదు, ఆ జ్వరం ఎప్పటికీ తగ్గదేమో అని భయంవేసింది. వున్నట్టుండి అత్తగారుంటే బాగుండు ననిపించింది శారద కే మనస్సుకి ఆవిడయితే ఆ మాటలూ ఈమాటలూ చెప్పి పాటల్లో కథల్లో వాణ్ణి వూరుకోబెట్టేది ఆవిడతో వున్నన్నాళ్ళూ మాధవుడికి బెంగ వుండేది కాదు ఆవిడ అలా మాధవుణ్ణి చేరదియ్యటం వల్ల తనకు ఎంత వీలు యిచ్చేదో ఇప్పుడు తెలిసివస్తోంది. ఆవిణ్ణి రమ్మని వుత్తరం వ్రాయమని చలపతిని అడుగుదామనుకుంది. మళ్ళీ ఏం గొడవలు వస్తాయో, సాఫీగా పోయే తమ సంసారంలో ఏం అశాంతి రేకెత్తుతుందో అని భయపడి ఆ ప్రయత్నం మానుకునేది

ఇంక అప్పుడప్పుడు చలపతి వేళాకోళాలు సకేసరి "స్కూలుఫైనలు ప్యాసయ్యావన్న మాటేగాని వంకాయకూరొండడమేనా చేతకాదు నిజంగా మా అమ్మచేస్తే?" అన్నాడో రోజున ఓ రోజున ఎంతకీ మాధవుడు పడుకోలేదు తనెదో పాడబోయింది అప్పుడే ఇంట్లోకి అడుగెడుతున్న చలపతి "ఏమేవ్ గట్టిగా పాడేవు గనక చుట్టుప్రక్కల పడుకున్నవాళ్ళు లేచి కూర్చుంటారు!"

మరో రోజుని మాధవుడు మరీ కింకపోరుపెట్టేడు ఏమన్నా, ఏంచేసినా వూరుకోలేదు చివరకి చలపతికికూడా లొంగలేదు శారదకేం అర్థంకాలా, ఏం చెయ్యటానికీ తోచిందికాదు. నిక్షేపంగా అంతవరకూ పాలుతాగి ఆడుకుంటూన్న వాడల్లా వున్నపళంగా మొదలెట్టేడు ఏడుపు ఎదురింటిలో నరసమ్మగారు "దిష్టితీసి పారెయ్యంటమ్మా" అని చెప్పింది అంటే ఏంచెయ్యాలనే శారద చూపులు చూసి ఆవిడే ఆ పని కాస్తాచేసి చక్కాబోయింది. వెంట[illegible] అంత గోలచేసినవాడూ నవ్వుతూ ఆడుకోడం చూసి శారద మొహం 'ఇంతైం'ది

మర్నాడు అంది శారద "మామగార్కి, రమ్మనమని రాయండి మాధవుడు బెంగెట్టుకున్నాడు" 'మాధవుడా? నువ్వా?' అని ప్రశ్నించాయి కొంటెగా చలపతి చిలిపి చూపులు.

"అల్లాగే" అని ఆఫీసుకి వెళ్లిపోయాడు, శారద రాసిచ్చిన తములపాకులు నముల్తూ

మాధవుడు 'మామ్మ' అంటూంటే, "మామ్మ వస్తారమ్మా, నాన్నగారు వుత్తరం రాస్తారుగా" అంటూ వాణ్ణి గుండెలికి హత్తుకుంది శారద.

చలపతి వుత్తరం రాసేడు

అక్కడ లక్ష్మమ్మగారికీకూడా శారద వెళ్ళినప్పట్నించీ ఏం తోచిందికాదు. ముఖ్యంగా మాధవుడు లేని లోటు ఆవిడకి చాలా అనిపించింది తప్పటడుగులు వేసుకుంటూ 'మామ్మామ్మ' అంటూ మాధవుడు తన దగ్గరకి బుల్లిచేతులు చాచుకుంటూ వస్తూంటే తను 'ఎవరొస్తారో ఎవరొస్తారో' అంటూ చటుక్కున వాణ్ణి దగ్గరకు లాక్కునేది ఇంట్లో ప్రతిగదీ, సావిడీ అంతా చిన్నబోయింది వాడు లేకపోతే. వాడి నవ్వులూ, కేరింతలూ, ఏడుపులూ, అల్లర్లూ ఇంట్లోని ఆ నిశ్శబ్దంలోంచి ప్రతిధ్వనించేవి తనూ కోడలూ ఏం మాటలనుకున్నా, ఎన్ని తగువులుపడ్డా మాధవుడిముద్దు మొహం చూసేసరికి ఆవిడ అన్నీ మర్చిపోయేది. తనకి తన భర్తకీ రోజంతా మాధవుడి ఆటపాటల్తోనే గడిచిపోయేది అల్లాంటి పసిపాపడు ఇంట్లో లేకపోయేసరికి కడుపులో చల్లచేసి నట్లనిపించింది. మాధవుణ్ణి చూస్తే బాగుండుననుకుంది

శారద గదిలోకి వెళ్లినప్పుడల్లా ఆమె జ్ఞాపకం వచ్చేది దగ్గరవున్నప్పుడు తాను ఎన్ని కలతలుపడ్డా శారద దూరంకాగానే ఎందుకో కోడల్ని చూడాలనిపించింది లక్ష్మమ్మగార్కి ఆవిడ నిత్య జీవితంలో శారద బాగా అలవాటైపోవడం మూలాన్ని ఆమె లేకపోతే తనకి చెయ్యి విరిగినట్లుగా వుంది ఇప్పుడు రెండుపూటలా తనే చేసుకోవాల్సి వస్తోంది ఏం ముక్కినా మూలిగినా ఇంటిపనులు తప్పడంలేదు శారద రాంపురం వెళ్లినతర్వాత ఆవిడ నాలుగు లంకణాలు చేసింది ఇంటిపనుల్తో ఓపిక లేక. మందుకోసం ముసిలాయన తిరగాల్సి వచ్చింది. చలపతి లేకపోవటం మూలాన్ని బజారుపనులూ అవీ ఆయనపై బడ్డాయి ఆవృద్ధాప్యంలో

"అబ్బాయివుంటే బాగుండును" అనుకున్నాడు ఎన్నిమారులో. ఆవిడ జ్వరంతో వున్న నాలుగునాళ్లూ ఆయనే మడిగట్టుకోవల్సి వచ్చింది "ఎందుకొచ్చిన పాట్లు? శుభ్రంగా కొడుకూ కోడలూదగ్గర వుండక" అని విసుక్కున్నాడు. ఆవిడకీ అదే అనిపించింది, భర్త తనమూలాన్ని కష్టపడుతున్నాడని బాధ పడింది. శారదవున్న

రోజుల్లో తనకేం జబ్బు చేసినా రాత్రింబవళ్లు కనిపెట్టుకు కూర్చునేది టయిము ప్రకారం మందూ అదీ ఇచ్చేది శారదని చూడాలనిపించింది "పోనీ అబ్బాయికో ఉత్తరం రాస్తారేమిటి?" అంది

ఆరోజే చలపతి ఉత్తరం అందింది. "ఏమేవ్, వాడే రాసేడే" అని చదివి వినిపించేడు

ఆవిడ జ్వరంనిమ్మళించగానే శ్యాంపురం ప్రయాణం కట్టేరు ముసిలిదంపతులు దారి పొడుగునా మాధవుణ్ణి 'ఎప్పుడు చూస్తానా' అని ఆత్రుతపడుతూ నేవుంది ఆవిడప్రాణం

ఇంటికి రాగానే, మాధవుడు ఒక్క ఎగురు ఎగిరాడు మామ్మపైకి, తన బుల్లి పాదాల్తో ఆవిడ గుండెలమీద పరవళ్ళు త్రొక్కేడు

"అప్పుడే అల్లా చిక్కిపోయాడు" అంది లక్ష్మమ్మ మాధవుడి తల నిమురుతూ

"బెంగెట్టుకున్నాడత్తయ్యా మొన్ననే తగ్గింది జ్వరం" అంది శారద

కొంతసేపు వాడిఆటల్తో గడిచిపోయింది. ఇంతలో చలపతి ఆఫీసునించిరావటంతోనే అందరూ కబుర్లలో పడిపోయారు.

శారద అనుకుంటుంది, ఇంక తనకి విషమపరీక్ష ప్రారంభమైందని అందుకే తమ ఉత్తరంవల్ల మరీ లోకువైపోతానేమో అని భయపడింది

లక్ష్మమ్మగారి మనస్సులో ఆవిడా అనుకుంటూంది, కోడలు మళ్ళీ తగవులు మొదలెడ్తుందేమో అని ఇద్దరూ వాళ్ళవాళ్ళ వుద్దేశ్యాల ప్రకారం త్యాగం చేస్తున్నామనీ అనుకుని అందుకు సిద్ధపడివున్నారు

లక్ష్మమ్మకి శారదగారింటికి రాగానే ఓ క్రొత్త వాతావరణంలోకి వచ్చినట్లనిపించింది తన ఇంట్లో తను వుండగా శారదని మామూలుగా ఆజ్ఞలుపెట్టి పనిచేయించుకున్నట్లు, శారద ఇంట్లో తను చెయ్యలేకపోతోంది ఏదో వక చెప్పలేని ఆటంకం అంతరాత్మలోంచి ఆవిణ్ణి వెనక్కిలాగుతూ, 'ఇది శారద యిలు నీవు మునుపటిలా ఆమెని ఆజ్ఞ పెట్టడానికి వీలులేదు' అని హెచ్చరిస్తున్నట్లు అనిపించింది అప్రయత్నంగా, ఆవిడ అందామనుకున్న మాటలు లోలోపలే వుండిపోతున్నాయి దాసీది, పాలవాడూ, చాకలీ అంతా శారదనే అమ్మగారంటూ ఆమె యజమానిగా వ్యవహరిస్తున్నారు

దాసీదాన్ని ఆవిడ కేకలువేసి పనులు చేయించుకుందామనుకుంటూనే అది శారద దాసిదనే, తలపు అడ్డువచ్చి ఆగిపోయేది ఇప్పుడు తన వ్యక్తిత్వం, తన ప్రాముఖ్యత ఏమైపోయాయి అని ఆశ్చర్యపడింది ఆ ఇంట్లో శారదే యజమాని, తను పైమట్టం మాత్రమే అనీ అభిప్రాయం దానంతటదే ఆవిడలో ఏర్పడి, తను ఇకముందు యజమానిగా అధికారం చలాయించటం అసహజం అనిపించింది

శారద నిత్యం తను యింట్లో జరుపుకునే పద్ధతుల్తో సహజంగా తను ఇంటి యజమానిలాగే ప్రవర్తిస్తోంది. ఆవిడ వచ్చింది కదా అని అన్నివిషయాలూ ఆవిడకి చెప్పి తను కేవలం ఆవిడ చేతిక్రిందవుండి చాకిరీ చేయటం మొదలెడితే మునపటి తగవులూ, మనస్పర్థలూ మళ్ళీ రేకెత్తుతాయేమో అని భయపడింది ఇంటపనులన్నీ తనే చేసుకుంటూ, ఆవిడకి ఏ శ్రమా లేకుండా—మాధవుడితో ఆడుకోటం తప్ప—అవసరమైన విషయాలు ఆవిడని అడిగి తెలుసుకుంటూ జీవితం గడపాలనుకుంది ఆమె నడతలో ఆవిణి ధిక్కరించటంగాని, 'నేనే యజమానిని సుమా' అనే హుందాతనం కాని లేదు తన అధికారంపోయిందే అని ఆవిడ బాధపడకుండా, ఆవిడ మనస్సు

నిరుద్యోగంతో యమయాతన పడుతున్న ఓ యువకుడికి రోడ్డుమీద అకస్మాత్తుగా దేవుడు ప్రత్యక్షమై ఓ వరం కోరుకోమన్నాడట!

యువకుడు చేతులు కట్టుకొని సవినయంగా—

"ఏం వద్దు యిప్పట్లో—పై జన్మలో మాత్రం నన్ను ఓ మంత్రిగారి ఏకైక పుత్రికగా పుట్టించు భగవాన్" అన్నాడట!

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా.

ఖమ్మమెట్టు ఏజెంట్లు
మెసర్సు రాధాకృష్ణ జనరల్ స్టోర్సు, కసబాంబోస్టు ఖమ్మంమెట్టు.
మహబూబ్ నగరం ఏజెంట్లు.
మెసర్సు ముత్యాలు & సన్సు, జనరల్ మర్చంట్సు



మల్లయుద్ధం

కృష్ణుడు బడికి రోజూ ఆలస్యంగా వచ్చేవాడు. ఎన్నిసార్లు చెప్పినా వినలేదు. ఆఖరికి ప్రాణం విసిగి ఒకనాడు మేష్టారు చితుకకొట్టెరు కొట్టి, "ఒరే! కృష్ణా! నిన్ను ఎందుకు కొట్టేనో తెలుసా?" అని అడిగినారు దానిమీద వాడు ఏడుపు ఆపుకుని, "బాగుందండి అయిన కాడికి నన్ను చావకొట్టేరు. ఎందుకు అలా చేసేరో కూడా యిప్పుడు మీకు తెలియదన్న మాట" అని జబాబిచ్చాడు

—సి బి జగన్నాధరావు, కాకినాడ

★ పెద్దదిక్కు ★

నొప్పించకుండా తను చేసే పనులన్నీ ఆవిడ చేత అవుననిపించుకునే చేద్దామనుకుంది శారద.

ఓనాడు - "అత్తయ్యా ఇవ్వాళ ఏం కూర వండమంటారు?" అంది శారద

"నన్ను అడిగేదేమిటే, వాడికీ నీకూ ఏం ఇష్టమయితే అదే వండు" అంది లక్ష్మమ్మ గారు ఆ అన్నదికూడా మామూలుగా సహజధోరణిలో అన్నది కాని, ఓ ఎత్తిపొడుపులా కాని, 'ఇక్కడ నా ప్రయోజకత్వం ఏముంది వెలిగిస్తున్నావుగా నీ ప్రభా' అని నిష్ఠురంగా అన్నట్టు కానిలేదు శారద కూడా అత్తమామల రుచుల్నీ అవసరాల్నీ తెలుసుకుని వాళ్ళకి తృప్తికలిగించేలాగే మసలుకుంటోంది

మరో రోజు—

"సినీమాకి వెళ్తున్నాం అత్తయ్యా"

"అల్లాగే వెళ్ళిరామ్మా మాధవుడు లేస్తే నేను చూసుకుంటానులే మీరు వెళ్ళండి" అని లక్ష్మమ్మ జవాబు

అత్తగారి ప్రవర్తన శారదకెంతో ఆశ్చర్యం కలిగించింది పూర్వపు అథార్టీ లేదు, అధికారం పోయిందనే ఉక్రోషం లేదు ఎంతో చనవుగా, ఆప్యాయంగా, తల్లిలా కష్టసుఖాలు గమనించి మసలుకుంటోంది

ఇహ లక్ష్మమ్మగారి ఆశ్చర్యం సరేసరి శారద తన ఇల్లుగదా అని ఆవిడమీద అథారీ చేయటంలేదు ఎక్కడికి వెళ్ళినా, ఏపని చేసినా, 'నా ఇష్టం నీకేం పోసిపొమ్మని' విర్రవీగకుండా తన్ను అడిగి సరే అనిపించుకుని మరీ చేస్తోంది

రోజులు దొర్లుకుపోతున్నాయి సంవత్సరం గిరగిరా తిరిగివచ్చింది ఆ రోజు రాత్రి—

శారద తమలపాకులు చిలకలు చుట్టి యిస్తూంటే చలపతి ఒక్కటొక్కటి వేసుకుంటూ అన్నాడు

"మాడు శారదా సరిగ్గా ఏడాది క్రితం ఈ రోజుని వచ్చేం ఈ వూరు ఈలోగా ఎన్నిమార్పులు! అందరం ఇల్లా పాతుగలిసి ఉండడం మన అదృష్టం"

శారద, ప్రక్కవుయ్యాల్లో నిద్రపోతూన్న మాధవుడి కేసి చూసిన చూపు అర్థంచేసుకుందుకి చలపతికి ఆట్టే సేపు పట్టలా ★